


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

శనివారం 9 ఆగస్టు 2025 పేజీలు 8





# ‘శ్రీకొండలమ్మ’ ఛైర్మన్ ఈడే మోహనుడేనా!

- ఎమ్మెల్యే రాము అనుచరుడే కొండలమ్మ ఛైర్మన్
- భక్తుల కొంగుబంగారం శ్రీకొండలమ్మ దేవస్థానం
- ధర్మకర్తల మండలికి దరఖాస్తుల ఆహ్వానం



గుడ్లవల్లేరు ఆగస్టు 8 మేజర్ న్యూస్ : శ్రీకొండలమ్మ అమ్మవారికి సేవను చేయాలంటే కాబోయే ఛైర్మన్ అదృష్టం ఉండాలి. అలాంటి కొండలమ్మ ఆశీస్సులు టీడీపీలో ఒక యువ నాయకుడికి లభించనున్నాయి. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు అత్యంత సన్నిహితంగా ఉండే అనుచరుడికే శ్రీ కొండలమ్మ ఆలయ ఛైర్మన్ పదవి దక్కుతుందన్న ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల నుంచి నేటి వరకు ఎమ్మెల్యే అడుగుజాడల్లోనే నడుస్తూ ఆయన చెప్పిన మాటే పరమావధిగా అడుగులు ముందుకు వేస్తున్న యువకుడికే కొండలమ్మ ఆలయ ఛైర్మన్ పదవి వరించనుందన్న ప్రచారం ఊపందుకుంది. వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి మిగతా 2లో

విగ్రహ రాజకీయాల పెనుగులాటలో...

# కుంటుపడుతున్న అభివృద్ధి

బీఎస్పీ ఎంపీటీసీ బర్రె ఉదయ్ కిరణ్



కంచికచర్ల ఆగస్టు 8 మేజర్ న్యూస్ : విగ్రహ రాజకీయాల సంగతి సరే మరి నియోజకవర్గ ప్రజల పరిస్థితి ఏంటి అని బిఎస్పి పార్టీ ఎంపీటీసీ బర్రె ఉదయ్ కిరణ్ నందిగామ నియోజకవర్గం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కు శుక్రవారం బహిరంగ లేఖ విడుదల చేశారు. ఈ లేఖ ద్వారా నియోజకవర్గ గ్రామాల్లో రోడ్ల నిర్మాణంలో, తాగునీరు అందించడంలో టిడిపి వైఎస్ఆర్సిపి పార్టీలు ఎందుకు పోటీ మిగతా 2లో...



విగ్రహ వివాదాలు వైసీపీ నాడు చేసి

# ఈనాడు నిరసన డ్రామాలు

నందిగామ, ఆగస్టు 8, మేజర్ న్యూస్ : ఎన్నడు ఎక్కడ లేని విధంగా వైసీపీ మొండితోక సోదరుల ఐదేళ్ల పాలన మొత్తం విగ్రహాల చుట్టూ వివాదాలతో నడవడానికి, నడిపించడానికి కారణాలు ఏమిటి అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రశ్నించారు. శుక్రవారం పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ ప్రజలు అడిగే ఏ ప్రశ్నలకు జవాబు చెప్పలేక ఏ సమస్యల నుండి ప్రజలను డైవర్ట్ చేయడానికి గాంధీ సెంటర్‌లో చట్టబద్ధంగా విగ్రహాన్ని తొలగించినప్పుడు

మిగతా 2లో...

# రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని తొలగించడం విధ్వంసక పాలనకు నిదర్శనం

మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్‌రావు, జిల్లా వైస్ సిపి అధ్యక్షులు దేవినేని అవినాష్



వివరాలు 3లో...

# వ్యర్థాలు ఎక్కువగా వచ్చే చోట కంపాక్టర్ బిన్స్‌ని పెంచండి



నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



వివరాలు 8లో..

స్త్రీ శక్తి పథకానికి బస్సులను

# పూర్తి కండిషన్లో ఉండేలా సిద్ధం చేయండి



వివరాలు 3లో

(మొదటిపేజీ తరువాయి)



### విగ్రహ రాజకీయాల పెనుగులాటలో...

# కుంటుపడుతున్న అభివృద్ధి

పడలేకపోతున్నాయన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని విగ్రహాల రొచ్చులో ప్రజాధనాన్ని వృధా చేస్తున్న టీడీపీ పార్టీ ఇకనైనా తమ బుద్ధుని మార్చుకోవాలని నియోజకవర్గ ప్రజలు అధికారాన్ని అప్పజెప్పింది కక్ష సాధింపు చర్య కోసం కాదు అని అభివృద్ధి,గుక్కెడు మంచినీరు, ఉద్యోగాలు,జీవన ప్రమాణాలను మెరుగుపరచడం కోసమని ఉదయ్ కిరణ్ అన్నారు. పూర్వం వైఎస్ఆర్సిపి అవలంబించిన విధానాలనే ప్రస్తుత అధికార కూటమి కూడా అవలంబిస్తుందని, ఇది ప్రజాస్వామ్యానికి రాజ్యాంగ మౌలిక విలువలకు అంత మంచిది కాదన్నారు. భవిష్యత్తులో నందిగామ నియోజకవర్గంలో కక్షపూరిత వాతావరణం, విద్వేషాలు పెరిగి ప్రజల మధ్య సోదర భావం, స్నేహపూర్వక వాతావరణం తగ్గి ఫ్యాక్షనిజానికి దారితీస్తుందని నియోజకవర్గానికి అంత శుభ పరిణామం కాదు అని ఆయన హెచ్చరించారు. వైఎస్ఆర్సిపి చేసిందని టిడిపి, టిడిపి వారు చేశారని వైఎస్ఆర్సిపి వారు ఇలా చేసుకుంటూ పోతే ఇంకెప్పుడు నందిగామ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారో సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు.ఇంకా త్రాగునీరు సక్రమంగా అందక గ్రామాలు పండ్ల కేంద్రాల ప్రజలు అవస్థలు పడటం సిగ్గుచేటు అన్నారు. పేరుకే కృష్ణ నది పరివాహక ప్రాంతం,మునేరు ప్రాంతాల సమీపంలో ఉన్న ఇంకా నేటికీ గ్రామాల్లో ప్రజలకు త్రాగడానికి గుక్కడు త్రాగునీరు లేదు అని, ఒకవేళ ఉన్నా సరైన సమయాలలో అందడం లేదని, ఒకవేళ అందినా రోజులు తరబడి వేచి ఉండాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. చేతనైతే ఇటువంటి సమస్యలకు శాశ్వత పరిష్కార మార్గాలు అందించాలని ఆయన కోరారు. ప్రభుత్వాసుపత్రిలో వసతులు సక్రమంగా లేక,మండల ప్రధాన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సరైన పరికరాలు లేవని,సిబ్బంది కొరత ఉందని, మందుల నిల్వలు లేవని ఆయన తెలిపారు. ఇక నందిగామ ఏరియా ఆసుపత్రి గురించి చెప్పాల్సిన అవసరం లేదని ప్రధాన సమస్య వస్తే నియోజవర్గ ప్రజలు ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని విజయవాడకు పరిగెత్తాల్సిందేనని అన్నారు. విగ్రహాల మీద పెట్టిన శ్రద్ధ ఈ రెండు పార్టీలు ఎందుకని ప్రభుత్వాసుపత్రుల సౌకర్యాలను మెరుగుపరచడంలో అవలంబించలేదో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ, రెవెన్యూ కార్యాలయాల్లో అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయింది అన్నారు.గ్రామ ప్రజలు సర్టిఫికెట్లు, పనులు నిమిత్తం మండల ప్రభుత్వ రెవెన్యూ కార్యాలయాలకు వెళితే ఫైలు కదరాలంటే చేతులు తడపాల్సిందేనని, పేదవాడు రోజులు తరబడి కాళ్లకు చెప్పులు అరిగేలా తిరుగుతున్నారని. ఇటువంటి వ్యవస్థను ఎందుకని నందిగామ నియోజకవర్గంలో టిడిపి వైఎస్ఆర్సిపి అధికారంలో ఉన్నప్పుడు ప్రక్షాళన చేయలేదో సమాధానం చెప్పాలన్నారు. స్త్రీలకు మరుగుదొడ్లను ఏర్పాటు చేసి వారి ఆత్మగౌరవాన్ని కాపాడాలని కోరారు.రోజువారి పనుల కోసం అవసరాల నిమిత్తం నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుండి మహిళలు వేల మంది గాంధీ సెంటర్ కు వస్తూ పోతూ ఉంటారని. అత్యవసరమై వారు మరుగుదొడ్లను వినియోగించుకోవాలన్న వినియోగించుకోలేని దౌర్భాగ్య స్థితిలో నందిగామ నియోజకవర్గ ఆడబిడ్డలు ఉన్నారని దానికి 30 సంవత్సరాల ఇండస్ట్రీ టిడిపి అధికార పార్టీ వారు సిగ్గుపడాలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి విగ్రహాల వివాద స్థలంలో నియోజకవర్గ స్త్రీలకు మరుగుదొడ్లను ఏర్పాటు చేసి వారి ఆత్మ గౌరవాన్ని కాపాడాలని వేడుకున్నారు. కావున కక్షపూరిత విగ్రహ రాజకీయాలను పక్కనపెట్టి నియోజకవర్గంలో ప్రధాన సమస్యల మీద దృష్టి పెట్టాలని, ప్రజల యొక్క జీవన ప్రమాణాలను పెంచుతూ అభివృద్ధికి దోహదపడాలని స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ను కోరారు.

# 'శ్రీకొండలమ్మ' ఛైర్మన్ ఈడే మోహనుడేనా!




(మొదటిపేజీ తరువాయి)

ఆలయం జిల్లాలోనే రూ.కోటి వార్షికాదాయం వచ్చే ప్రముఖ అమ్మవారి ఆలయంగా ఈ గుడికి ప్రత్యేకత ఉంది. ఈ ఆలయానికి ధర్మకర్తల మండలి విషయంలో ఎప్పటి నుంచో ఛైర్మన్ నాదంటే నాదంటూ టీడీపీ నాయకులు ఎందరో పోటీ పడుతూ వచ్చారు. కాని ఎమ్మెల్యే రాము తాను మాట ఇచ్చిన యువకుడికే ఆ పదవిని కట్టబెట్టపోతున్నారన్న వాదనలు వినబడుతున్నాయి. ఈ ఆలయ కమిటీకి నోటిఫికేషన్‌ను అధికారులు విడుదల చేయటంతో ఆలయ ఛైర్మన్‌పై టీడీపీలో చర్చలు తారాస్థాయికి చేరాయి. కాని ఎట్టకేలకు ఎమ్మెల్యే వెనిగండ్ల గెలుపుకు ఎన్నికల్లో అత్యంతగా కృషి చేసిన వ్యక్తికే ఛైర్మన్ ఇస్తారన్న వాదనలు ఎక్కువగా ఉన్నాయి. గుడ్లవల్లేరు మండలంలోని చింతలగుంటకు చెందిన ఈడె వెంకట విష్ణు మోహన్‌రావు(మోహన్) పేరు ఇపుడు అందరిలో మారుమ్రోగిపోతుంది. అదే మోహన్ సామాజిక వర్గానికి చెందిన ఒక నలుగురైదుగురు టీడీపీ నేతల పేర్లు మాత్రం వినబడినా నోటిఫికేషన్ రావటంతో ఆ పేర్ల ప్రచారం మరుగున పడిపోయింది. ఇపుడు ఎక్కడ చూసినా ఎమ్మెల్యే రాము తరపున ఈడె మోహన్ పేరు బలంగా వినబడుతుంది. ఎమ్మెల్యే రాము గెలుపు కోసం నిజాయితీగా పని చేసిన నాయకుల్లో మోహన్ ఒకరు కావటంతో ఈ పదవి ఆయన్ను వరించనుంది. అలాగే గుడ్లవల్లేరు మండలంలోని టీడీపీ నాయకుల్లో ఎక్కువ శాతం మంది మద్ధతు కూడా



మోహన్‌కే మెండుగా ఉంది. పరోక్షంగానూ, ప్రత్యక్షంగానూ గుడ్లవల్లేరు నాయకులు మెజార్టీ శాతం మంది మోహన్‌కే బలం చేకూర్చటంతో ఈ పదవిని ఇచ్చేందుకు ఎమ్మెల్యే వెనిగండ్లకు మార్గం సుగమం అయ్యినట్లే.

**కొలిచిన భక్తుల**

**కొంగు బంగారం కొండలమ్మ**

కొలిచిన భక్తులకు కొంగు బంగారంగా శ్రీ కొండలమ్మను భక్తులు విశ్వసిస్తున్నారు. అమ్మవారి ఆలయానికి ప్రతి ఆదివారం ఉమ్మడి కృష్ణాజిల్లా నుంచే గాక ఇరు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి మొక్కుబడులు చెల్లిస్తున్నారు. వారానికి 25-30వేల మంది భక్తులు తల్లిని దర్శించుకుంటున్నారు. గురువారం కూడా అమ్మవారికి భక్తుల తాకిడి ఉంటుంది. సినీ నటులు, నిర్మాతలు, దర్శకులు, రాజకీయ నేతలు, పారిశ్రామిక వేత్తలు, వ్యాపార వేత్తలు, రైతులు ఒక్క రంగమే కాదు అన్ని రంగాలకు చెందిన భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు. ఈ ఆలయానికి వచ్చి ఏం కోరుకుంటే అది తీరుస్తూ వారి నుంచి పూజలందుకుంటున్నారు కొండలమ్మ తల్లి. కృష్ణాజిల్లాలోనే శక్తి ఆలయాల్లో దేవాదాయ లెక్కల ప్రకారం ఆదాయంలో ప్రాధాన్యతతో ఈ ఆలయం నమోదు కాబడింది. 2005లో ఈ ఆలయాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు స్వాధీనం చేసుకున్నారు. తొలి ఛైర్మన్‌గా తాళ్లూరి మాధవ్, మేనేజర్‌గా జక్కా ధర్మారాయుడిని అప్పటి ప్రభుత్వం నియమించింది. భక్తుల నుంచి ఏడాదికి దాదాపు ఒక రూ.కోటి కానుకల రూపంలో ఆదాయం వస్తుంది.

**దరఖాస్తు చేసుకోండి :**

**- ఆకుల కొండలరావు, కొండలమ్మ దేవస్థాన కార్యనిర్వహణాధికారి**

శ్రీకొండలమ్మ అమ్మవారి దేవస్థాన ధర్మకర్తల మండలి నియామకానికి దరఖాస్తు చేసుకోవాలి. దేవదాయ ధర్మదాయ కమీషనర్ గొల్లపూడి వారి ఉత్తర్వుల ప్రకారం ఈ ఆలయ నూతన ధర్మకర్తల మండలి నియామకం నోటిఫికేషన్ జారీ అయ్యింది. 20రోజుల లోపు ఆసక్తితో పాటు అర్హత కలిగిన అభ్యర్థులు దేవదాయ ధర్మదాయ చట్టంలో నిర్ణయించబడిన ప్రోఫార్మా-2 ప్రకారం ధరఖాస్తులను పంపించాలి.

# చిన్నారిని అపహరించిన నిందితులు అరెస్ట్



విజయవాడ, మేజర్ న్యూస్ : ది07.08.2025వ తేదీన రాత్రి సుమారు 10:30 గంటలకు వేటపాలెం గ్రామస్తుడు సైకం మస్తాన్ అను వ్యక్తి జీఆర్పి పోలీస్ స్టేషన్, విజయవాడకు వచ్చి తన మూడు సంవత్సరాల కుమార్తె శ్రావణి నీ విజయవాడ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫామ్ 01, రిజర్వేషన్ కౌంటర్ వద్ద నుంచి గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు అపహరించినారు అని, తప్పిపోయిందని పొంతనలేని విధంగా తెలిపినాడు. జే వి రమణ, ఎస్ హెచ్ ఓ జి ఆర్ పి, విజయవాడ ఆ విషయాన్ని తెలుసుకుని వెంటనే జి ఆర్ పి, ఆర్పిఎఫ్ బృందా లతో కలిసి అపహరించబడిన పాపను వెతుకుట ప్రారంభించారు. విజయవాడ రైల్వే స్టేషన్‌లో గల సీసీటీవీ చెక్ చేయగా ఒక మహిళ, ఒక పురుషుడు కలసి ఆ పాపను అపహరించినట్లుగా గుర్తించారు. తదుపరి జి ఆర్ పి, ఆర్పిఎఫ్ సిఐ గార్ల బృందాలు రైల్వే స్టేషన్ బయట, కృష్ణలంక లిమిట్స్ లో బస్టాండ్ సీసీటీవీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించగా ఆ ఇద్దరు అనుమానిత వ్యక్తులు, పాపను తీసుకుని విశాఖపట్నం వైపుకు వెళ్ళు బస్సు నెంబర్ ఏపి 40 జెడ్ 0021 లో ఎక్కినట్లుగా గుర్తించారు. అనంతరం ఎస్ హెచ్ ఓ జి ఆర్ పి గారు ఆ బస్సు డ్రైవర్ ప్రసాద్‌కు ఫోన్ చేసి అనుమానిత వ్యక్తులు గురించి తెలియపరచగా, వారు పాపతో పాటు ఆ బస్సులోనే ఉన్నట్లుగా నిర్ధారించినారు. తదుపరి ఎస్ హెచ్ ఓ జి ఆర్ పి విజయవాడ ఎస్ హెచ్ ఓ జి ఆర్ పి రాజమండ్రి వారి సహకారంతో ఆ ఇద్దరూ అనుమానిత వ్యక్తులను అపహరించబడిన పాపతో పాటు వారు ఆధీనంలోకి తీసుకొని తదుపరి ఎంక్వైరీ నిమిత్తం జిఆర్పి విజయ వాడకు తరలించినారు. అపహరించబడిన పాప యొక్క తండ్రి మీద అను మానం కలగడంతో ది 08.08.2025 తేదీన ఎస్‌హెచ్‌ఓ జి ఆర్ పి విజయవాడ వారు ఆ పాప తల్లి అయిన సైకం వెంకటేశ్వరమ్మ ను విజయవాడకు పిలిపించి విచారించగా, తన భర్త అయినా సైకం మస్తాన్ నాలుగు నెలలుగా తమకు దూరంగా ఉంటున్నాడని, రెండు రోజుల క్రితం తన చిన్న కూతురు అయిన శ్రావణి నీ తన వద్ద నుండి అపహరించినాడు అని తెలిపినారు. తల్లి అయిన వెంకటేశ్వరమ్మ ఫిర్యాదు మేరకు ఎస్‌హెచ్‌ఓ జి ఆర్ పి వారు ఎఫ్ఐఆర్ నమోదు చేసి క్రైం నెం.256/2025 యు/యస్ 137(2),139(1) & (3),143(2) & (4)ఆర్/డబ్ల్యూ3(5) బిఎన్ఎస్ మరియు జువెనైల్ జస్టిస్ చట్టంలోని సెక్షన్ 81 2015 లో దర్యాప్తు మొదలు పెట్టినారు. ఆ పాప తండ్రి అయిన సైకం మస్తాన్ ను, ఇద్దరు అనుమానిత వ్యక్తులను విచారించగా శ్రావణి నీ తల్లి దగ్గర నుంచి అపహరించి ఆ ఇద్దరు వ్యక్తులకు 5000 రూపాయలకు అమ్మి వేసిన విషయాన్ని ఒప్పుకున్నాడు. ఆ ఇద్దరు వ్యక్తులు ఆ పాపను బిక్షాటన కొరకు రాజమండ్రి తీసుకుని వెళ్ళుచుండగా పోలీసు వారు పట్టుకున్నారని తెలిపినారు. గతంలో కూడా సైకం మస్తాన్ తన మూడో కుమార్తెను వేటపాలెం లోనే వేరే వ్యక్తులకు విక్రయించినాడని తెలిసినది. ఎస్‌హెచ్‌ఓ జి ఆర్ పి విజయవాడ వారు ఆ ముగ్గురు వ్యక్తులను ఈ కేసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగినది.

# విగ్రహ వివాదాలు వైసీపీ నాడు చేసి ఈనాడు నిరసన డ్రామాల

(మొదటిపేజీ తరువాయి)

వైసీపీ నాయకులు ఎందుకు గగ్గోలు పెడుతున్నారు.గతంలో వీరు అనుసరించిన తీరును ప్రజలు ఇంకా మరిచిపోలేదు. అప్పుడు జాతీయ నాయకులు, దేశ నేతల విగ్రహాలను అర్ధరాత్రి పూట జె.సి.బి.లతో కూల్చి, వాటిని మున్సిపల్ కార్యాలయం బాత్‌రూమ్‌ల పక్కన పడేశారు.ఆ దారుణాలను ప్రశ్నించిన ప్రస్తుత ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ని అమానుషంగా లాగి పడేసి, అక్రమంగా కేసులు పెట్టారు.100 పడకల ఆసుపత్రి, కేంద్రీయ విద్యాలయం, రూ.87 కోట్ల మంచినీటి ప్రాజెక్టు....ఇలాంటి ఎన్నో విలువైన పథకాలు కేవలం ప్రచారానికి మాత్రమే పరిమితమయ్యాయి.గాంధీ సెంటర్లోని జాతిపిత మహాత్మా గాంధీ చారిత్రాత్మక విగ్రహాన్ని ఎవరికి అడ్డం లేకపోయినా ఎందుకు తొలగించవలసి వచ్చిందో అన్న ప్రశ్నకు ఈరోజు వరకు వైసీపీనాయకులు ప్రజలకు జవాబు ఇవ్వలేదు.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి అడ్డంగా వస్తుందన్న' ఒకే ఒక్క కారణంతో అర్ధరాత్రి పూట మహాత్మా గాంధీ గారి విగ్రహాన్ని తొలగించి పారేశారు. ప్రజల మనోభావాలను పట్టించుకోకుండా నందిగామకు ఎంతో పేరు తీసుకువచ్చిన ఆ చారిత్రాత్మక విగ్రహం పట్ల ఈ నిర్లక్ష్యం ప్రజల గుండెల్లో గాయం చేసింది. ఆ కనీసం విగ్రహాన్ని తిరిగి ఎక్కడో ఓచోటైన ప్రతిష్ఠించడానికి తెలుగుదేశం పోరాటం చేయవలసి వచ్చింది. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి అడ్డం వస్తుందన్న ఒక్క కారణంగా చారిత్రాత్మక గాంధీ విగ్రహాన్ని తొలగించినందుకు నిరసనగా ప్రజలు తమ ఓట్లతో గట్టిగా బుద్ధి చెప్పినా వాస్తవాలను గ్రహించలేని పరిస్థితుల్లోనే ఈనాటికీ వైసీపీ నాయకులు ఉన్నారు.గతంలో విగ్రహాల చుట్టూ నీచ రాజకీయాలు నడిపిన వారే, ఇప్పుడు చట్టబద్ధ చర్యలను ప్రశ్నించడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనం. అభివృద్ధి, సంక్షేమంపై మాట్లాడటానికి ధైర్యం లేక, సూపర్ సిక్స్ అమలుపై ప్రజలలో అపోహల రేపాలని ప్రత్యేక కార్యక్రమం చేపట్టడం అది విఫలం అవడం, ప్రజలు వైసీపీ నాయకులపై తిరుగుబాటు చేయడంతో మళ్లీ పాత నాటకాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. నందిగామ ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారే తప్ప, ఇలాంటి నాటకాలు కాదు.గతంలో చట్టాలను తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా అరాచకాలు చేసి ఇప్పుడు చట్టబద్ధ చర్యలపై నిరసన వ్యక్తం చేయడం వైసీపీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. తెలుగుదేశం పార్టీ దీనిని తీవ్రంగా ఖండిస్తుంది అన్నారు.

# రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని తొలగించడం విధ్వంసక పాలనకు నిదర్శనం





**నందిగామ, ఆగస్టు 8, మేజర్ న్యూస్:** ప్రజానేత ఉమ్మడి రాష్ట్ర దివంగత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని దుర్మార్గంగా,అక్రమంగా అర్ధరాత్రి సమయంలో తొలగించడం ఉన్మాదచర్య మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్రావు, జిల్లా వైస్ సిపి అధ్యక్షులు దేవినేని అవినాష్ అన్నారు. శుక్రవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం గాంధీ సెంటర్లో తొలగించడం పై పట్టణంలోని వైసీపీ కార్యాలయం నుండి ర్యాలీగా గాంధీ సెంటర్ వచ్చి ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలోని విగ్రహాన్ని పరిశీలించి పోలీసులకు కంప్లైంట్ చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ నందిగామ గాంధీ సెంటర్ లో అర్ధరాత్రి దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహం మున్సిపల్ అధికారులు తొలగించారన్నారు. గెలిచిన ప్రతి రోజులకే గాంధీ సెంటర్ అభివృద్ధి స్థలాఫలకాలు పాల్లొని గద్ద పలుగులతో విధ్వాసం చేశారు. పట్టణంలోని ప్రధాన రోడ్లు అభివృద్ధికి నిర్మించిన డివైడర్లు పగలగొట్టి నాశనం చేశారు. సంవత్సర కాలంలో నందిగామ నియోజకవర్గంలో అడ్డగోలుగా వేలాది లారీల తో ఇసుక అక్రమ రవాణా చేస్తూ డబ్బులు సంచులు పోగు చేసుకుంటున్నారు. రాఘవపురం కొండ అక్రమ మైనింగ్ చేస్తూ అక్రమ సంపాదనకు సహకరిస్తున్నారు. వందలాది వైసిపి నాయకులు కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టిస్తున్నారు. నియోజకవర్గంలో రేషన్ దందా లిక్కర్ దందా జోరుగా కమిషన్లో దందా నడుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్,స్థానిక ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు తిరువూరు ఇంచార్జ్ స్వామి దాసు పునూరు గౌతమ్ రెడ్డి, వివిధ హోదాల పార్టీ నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు.కక్షపూరితంగా తొలగించిన వైయస్ ఆర్ విగ్రహం ఉన్న చోటే యధావిధిగా ఏర్పాటు చేయాలనీ వైసీపీ నేతలు డిమాండ్ చేశారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో మామిడి మొక్కల పంపిణీ



**పమిడిముక్కల ఆగస్టు 8 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండలం ముళ్ళపూడి గ్రామంలో జనసేన పార్టీ గ్రామస్థాయి సమావేశం గ్రామ జనసేన పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పామర్రు నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ మాట్లాడుతూ గ్రామంలో పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కూటమి నాయకులతో కలిసి గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు, ప్రజలకు అవసరమైన సహకారాన్ని అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీ నాయకుడు యామిని సుధాని ఆధ్వర్యంలో గ్రామస్తులకు మామిడి మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐటీ కో- ఆర్డినేటర్ కాకర్ల దుర్గాప్రసాద్, రావర్ల ఎంపీటీసీ సభ్యులు కూనపరెడ్డి సుబ్బారావు, స్థానిక జనసేన పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వరలక్ష్మి దేవిగా బాలా త్రిపుర సుందరి అమ్మవారు





**మొవ్వ మేజర్ న్యూస్ :** శ్రీ వరలక్ష్మీ వ్రతం పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన మొవ్వ శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో వేంచేసి ఉన్న శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారు, కూచిపూడి శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ రామలింగ లింగేశ్వర స్వామి వారిలో ఆలయంలో వేంచేసి ఉన్న శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారు శ్రావణమాసం మూడవ శుక్రవారం రోజున వరలక్ష్మి అమ్మవారుగా భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే పెదపూడి, చినముత్తేవి, కోసూరు, కాజా గ్రామాల్లోని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



## స్త్రీ శక్తి పథకానికి బస్సులను పూర్తి కండిషన్లో ఉండేలా సిద్ధం చేయండి

### కృష్ణా జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్. కె.వెంకటేశ్వర్లు

**గన్నవరం, ఆగస్టు 8, మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా ఏపీఎస్ఆర్టీసీ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ కె. వెంకటేశ్వర్లు శుక్రవారం గన్నవరం ఆర్టీసీ డిపోను సందర్శించారు. ఆగస్టు 15 నుంచి అమలులోకి రానున్న స్త్రీ శక్తి మహిళల ఉచిత ప్రయాణ పథకానికి అన్ని బస్సులను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని సిబ్బంది, సూపర్వైజర్ల ను ఆదేశించారు. బస్సుల కండిషన్, టాయిలెట్ల పరిశుభ్రత, బస్ స్టేషన్లో సీటింగ్, లైటింగ్, మంచినీటి సదుపాయాలను పరిశీలించిన ఆయన, రద్దీకి అనుగుణంగా అదనపు ట్రిప్పులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రయాణికులతో మర్యాదగా వ్యవహరించాలని, ట్రిప్పులు ఎలాంటి క్యాన్సిలేషన్ లేకుండా నడపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శివాజీ, సూపర్వైజర్లు వెంకటేశ్వరరావు, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రావణ శుక్రవారం మహోత్సవాలు



**నందిగామ, ఆగస్టు 8, మేజర్ న్యూస్:** మండలంలో ఘనంగా శ్రావణ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మూడవ శుక్రవారం పలు దేవి ఆలయాల్లో మహిళలు వరలక్ష్మి వ్రతం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. నందిగామ మండలం పల్లగిరి గట్టుపై గల త్రిశక్తి పీఠంలోని కనకదుర్గ కనకమహాలక్ష్మి జ్ఞాన సరస్వతి అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణలు పలు రకాల పుష్పాలతో విశేష అర్చనలు మహిళలు వరలక్ష్మీ వ్రతం, కుంకుమార్చనలు పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శనివారం శ్రావణ పౌర్ణమి పురస్కరించుకుని త్రిశక్తి పీఠంలో కనకదుర్గ కనకమహాలక్ష్మి అమ్మవార్లకు సుగంధద్రవ్యాలతో అభిషేకాలు, అమ్మవార్లకు 54 కేజీల పసుపు కొమ్ములతో ప్రత్యేక అలంకరణలు, విశేష అర్చనలు సామూహిక కుంకుమార్చనలు మూలమంత్ర హోమాది క్రతువులు పూర్ణాహుతి పూజా కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలని ఆలయ అర్చక స్వాములు యనమదల రాజేష్ శర్మ తెలిపారు.మాగల్లు గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో రాజ్యలక్ష్మి అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణలు కుంకుమార్చన పూజలు నిర్వహించారు పవిత్ర కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.



## 'స్టీలేజ్ ఉత్సవం' ప్రచారం భారతదేశంలోని 100 ప్రధాన నగరాల్లో ప్రారంభించబడింది

**విజయవాడ మేజర్ న్యూస్ :** విజయవాడ – గన్నేబో, ఫిజికల్ సెక్యూరిటీ సొల్యూషన్స్ రంగంలో గ్లోబల్ నాయకుడు, స్టీలాజ్, చబ్బ్ సేఫ్ వంటి విశ్వసనీయ బ్రాండ్ల ద్వారా 90 సంవత్సరాలుగా భారతీయ వినియోగదారులకు అత్యుత్తమ భద్రతా పరిష్కారాలను అందిస్తోంది. బిఐఎస్ ప్రమాణాలకు అనుగుణంగా తయారు చేసిన బిఐఎస్ సర్టిఫైడ్ సేఫ్, స్ట్రాంగ్ రూమ్ డోర్లు, లాకర్ల గురించి ప్రజల్లో అవగాహన పెంపొందించడానికి, గన్నేబో సంస్థ ఆగస్టు 1 నుండి 14 వరకు 'స్టీలేజ్ ఉత్సవం' పేరుతో విస్తృత ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ ప్రచారం దేశవ్యాప్తంగా 100కి పైగా నగరాలలో నిర్వహించబడుతోంది. ఇది భౌతిక భద్రతా పరిష్కారాల రంగంలో ఇప్పటివరకు చేపట్టిన అత్యంత భారీ గ్రౌండ్ యాక్టివేషన్ కార్యక్రమాలలో ఒకటిగా నిలుస్తోంది.

## బాపిరాజు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**పెదపారుపూడి ఆగస్టు 8 మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గురువింద గుంట గ్రామంలో ఇటీవల గంజి బాపిరాజు భార్య మృతి చెందగా ఆ కుటుంబాన్ని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందించిన ఎమ్మెల్యే వర్ల, గురుమూర్తి



**పెదపారుపూడి ఆగస్టు 8 మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గురువింద గుంట గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకున్న దుంగ గంగారత్నం కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 46,051 రూపాయల చెక్కును ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అందజేశారు. రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తితో కలిసి ఎమ్మెల్యే కుమార్ రాజా లబ్ధిదారునికి ఇంటికి స్వయంగా వెళ్లి ఈ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో ముదిగొండ శాస్త్రి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శ్రావణ శుక్రవారం పర్వదినాన సందర్భంగా మచిలీపట్నం బచ్చుపేట వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో ముదిగొండ శాస్త్రి అమ్మవారి లీలా విశేషాలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వేంకటేశ్వర భక్త సంఘం అధ్యక్షులు కెవిఎల్ ఎన్ ఆచార్యుల వారు, ప్రముఖ నాట్యాచార్యులు వేదాంతం రాధేశ్యాం పాల్గొని ప్రసంగించారు.

# అభివృద్ధి, సంక్షేమం, భవిష్యత్ కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న ప్రభుత్వం





**పామర్రు ఆగస్టు 8 మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి, సంక్షేమం, భవిష్యత్ అనే కార్యక్రమాలతో ముందుకు సాగు తోందని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంతోపాటు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమా లకు కూడా స్వీకారం చుట్టామన్నారు. అంతేకాక భవిష్యత్ తరాలకు ఉపయో గపడే విధంగా వివిధ కార్యక్రమాలను కూడా రూపొందించి అందుకను గుణంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన పామర్రు లో శిథిలావస్థకు చేరిన అగ్నిమాపక కేంద్రం భవనం స్థానంలో నూతన భవన నిర్మాణానికి శుక్రవారం ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఏర్పాటుచేసిన సభా కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ తమ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 13 నెలల కాలంలోనే నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు. పమిడిముక్కల మండలం లోని వేల్పూరు వద్ద తొమ్మిది నెలల కాలంలోనే కోటి రూపాయల వ్యయంతో నూతన వంతెనను నిర్మించి ప్రారంభోత్సవం చేసినట్లు తెలిపారు. అలాగే మూడు నెలల క్రితం పామర్రు మండల పరిధిలోని ఐనంపూడి గ్రామంలో నూతన పారిశ్రామికవేత్తలను తయారు చేయడంలో భాగంగా ఎం.ఎస్.ఎం. ఈ పార్కు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. పామర్రు సెంటర్లో అన్న క్యాంటీన్ ఏర్పాటుకు శంకుస్థాపన చేసి పనులను కూడా ప్రారంభించామ న్నారు. అలాగే ఆరు కోట్ల రూపాయల వ్యయంతో సామాజిక ఆరోగ్య కేంద్రం భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు బస్టాండు మరమ్మతుల పనులను మొదలుపెట్టి పూర్తి చేశామన్నారు. ఈ విధంగా ఒక్కొక్క అభివృద్ధి పనిని పూర్తిచేస్తూ ప్రజలకు మంచి సౌకర్యాల ను అందిస్తున్నామన్నారు. అందుకే ప్రజల నుండి మంచి ప్రభుత్వం అనే గుర్తింపు తమకు లభించిందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. తొలుత 15వ ఆర్థిక సంఘం నిధులు కోటి 25 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిం చనున్న అగ్నిమాపక కేంద్ర భవన నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జన్ను శోభన్ బాబు, పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ డిఇఇ జి.శ్రీనివాస రావు, స్థానిక అగ్నిమాపక కేంద్రం అధికారి రాంబాబు, మండల బిజెపి అధ్యక్షుడు ముదునూరి శివకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు చాట్ల రమేష్, వీరంకి వెంకటేశ్వరరావు, మంతెన రామాంజనేయులు పాల్గొన్నారు.



## మచిలీపట్నం పార్కుకు ఆధునిక హంగులు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సేవా తత్పరుడు, దివి లేబరేటరీస్ మేనేజింగ్ డైరెక్టర్ దివి మురళీకృష్ణ అభినందనీయుడని మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చోడే వీర వెంకట సత్య బాపిరాజు అన్నారు. కాళీపట్నం ఉమా ప్రార్థన గీతంతో సభను ప్రారంభించారు.స్థానిక మాకర్ల వెంకటస్వామి నాయుడు పార్కులో దివి మురళీకృష్ణ ప్రసాద్ ఏర్పాటుచేసిన పలు కార్యక్రమాలను బాపిరాజు ప్రారంభించారు. శిలాఫలకం, మహిళల జిమ్, పిల్లల ఆట స్థలం, ఔటర్ రింగ్ ఇన్నర్ రింగ్ రోడ్లను ప్రారంభించారు. అన్ని వయసు మహిళలకు అనుకూలంగా పరికరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాపిరాజు మాట్లాడుతూ సమాజ హితం కోరుతూ బందరు పూర్వ విద్యార్థి మురళీకృష్ణ బందరు నగరంపై మమకారంతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. ఆయనను ప్రోత్సహించడంతోపాటు వాటి ఏర్పాటును అత్యంత శ్రద్ధతో పర్యవేక్షించిన మురళీకృష్ణ సహాధ్యాయి దోరర్ల హేమ ప్రకాష్ ప్రశంసనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో దొరర్ల హేమ ప్రకాష్, డా. మొగిలిశెట్టి ఆనంద్ స్వరూప్, డా. విజయమూరి వెంకట సుబ్బారావు, తాడేపల్లి నాగ వెంకట మురళీకృష్ణ, పిళ్లారిశెట్టి శ్రీనివాస్,పిళ్ళారిశెట్టి సత్యనారాయణ, నాయని లక్ష్మణగాంధీ, కోకా మహేష్,యారా పార్వతి, ముప్పిరిశెట్టి అనిత, దొరర్ల బాలనాగ సుందరి, కాళీపట్నం ఉమ తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న రోడ్డు సమస్యకు తెర



**పామర్రు ఆగస్టు 8 మేజర్ న్యూస్:** పామర్రు మండల పరిధిలోని జుజ్జువరం గ్రామంలో దీర్ఘకాలంగా రైతులు ఎదురుచూస్తున్న రోడ్డుకు ఎమ్మెల్యే కుమార్ రాజా చొరవతో మోక్షం లభించింది. గతంలో ఓఎన్జిసి సంస్థ తవ్వకాళ్ళ కోసం రోడ్డును నిర్మించింది. అనంతరం వారు ఆ ప్రాంతం వదిలేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎన్నో సంవత్సరాలుగా రైతులు రహదారి అభివృద్ధి పరచాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఫలితం ఉండటం లేదు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కుమార్ రాజా చొరవ చూ పి మండల పరిషత్ నిధులు 20 లక్షల రూపాయలు ఈ రోడ్డు అభివృ ద్ధికి మంజూరు చేయించారు. ఈ నిధులతో చేపట్టే రోడ్డు పనులకు శుక్రవారం ఆయన భూమి పూజ నిర్వహించారు. దీంతో రైతులు, గ్రామస్తులు కుమార్ రాజాకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జన్ను శోభన్ బాబు, గ్రామ సర్పంచి పుట్టి పున్నమ్మ, ఎంపిటిసి సభ్యురాలు పసుపులేటి నాంచారమ్మ, తెలుగుదేశం పార్టీ నాయ కులు జన్ను నాగ మురళి, పసుపులేటి రామప్రసాద్, చాట్ల రమేష్, జోగి గంటలయ్య, మండల పరిషత్ ఏఇ రామారావు తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందించిన ఎమ్మెల్యే కుమార్ రాజా

**పమిడిముక్కల ఆగస్టు 8 మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వీరంకిలాకు గ్రామంలో శంఖాబత్తుల కస్తూరి కి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 52,284 రూపాయల చెక్కును పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా లబ్ధిదారుల గృహానికి వెళ్లి స్వయంగా అందించారు. ఈ సందర్భంగా ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని గురించి లబ్ధిదారురాలును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాజులపాటి శ్రీనివాసరావు, కృష్ణాపురం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ నాదెళ్ళ సుబ్రహ్మణ్యం, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి శ్రావణ మాస సారెను అందజేసిన పెనుగంచిప్రోలు మహిళలు



**పెనుగంచిప్రోలు,ఆగస్టు 8, మేజర్ న్యూస్ :** శ్రావణ మాసపు తొలి సారెను శ్రీ తిరుపతమ్మ అమ్మవారి కి సూర్య కుమారి ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు మహిళా మండలంలో పాల్గొని మేళతాళాలతో డప్పునృత్యాలతో శ్రీ తిరుపతమ్మ అమ్మవారి కి శ్రావణ శుక్రవారం సందర్భంగా మహిళలందరూ కలిసి అందజే యడం జరిగింది. శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి తొలిసారెను అందించటం మాకు ఎంతో గొప్పగా ఉందని,మా గ్రామ విలవేల్పుగా కొలుస్తున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దివ్య ఆశీస్సులు మా అందరిపై ఉండాలని మహిళలందరూ కోరారు.అమ్మ ఆశీస్సులు ఉంటే ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించుకుంటామని ఆనందాన్ని వ్యక్తం చేశారు. గ్రామ పుర ప్రముఖులు ఆధ్యాత్మికవేత్త వాసిరెడ్డి బెనర్జీ,డైరెక్టర్ బెజవాడ శ్రీనివాసరావు ఆధ్యాత్మిక సేవకురాలు కాకాని పద్మ ఎందరో ప్రముఖులు ఎక్కువ సంఖ్యలో మహిళలు, యువతులు, కన్యలు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలి

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ఈ నెల 23 నుండి 25 వరకు ప్రకాశం జిల్లా ఒంగోలు లో జరగబోయే సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్య దర్శివర్గ సభ్యులు కే వివి ప్రసాద్ పిలుపునిచ్చారు. కృష్ణాజిల్లా చల్లపల్లిలోని శ్రీ చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో కే వి వి ప్రసాద్ శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభలలో కృష్ణాజిల్లా నుండి పాల్గొనబోయే డెలిగేట్స్ ఎంపిక జరిగినట్లు ఆయన వివరించారు. 12 మంది పూర్తిస్థాయి డెలిగేట్స్ గా, ఒకరు ఆహ్వానసంఘం గా పాల్గొననున్నట్లు నిర్ణయించామని ఆయన పేర్కొన్నారు. ఈ మహాసభలలో భాగంగా జరగబోయే ప్రదర్శనలో కృష్ణా జిల్లా నుండి 200 మందిని సమీకరించాలని కార్యవర్గ సమావేశంలో నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈనెల 23న జరిగే సిపిఐ రాష్ట్ర మహాసభలలో రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ పరిణామాలు, దేశవ్యాప్తంగా రైతాంగా, కార్మిక ప్రజా వ్యతిరేక విధానలపై చర్చ జరుగుతుందన్నారు. మహాసభలలో రెండు పార్టీలకు భిన్నంగా కొత్త దనం రావాలని,మూడవ ప్రత్యామ్నాయం దిశగా కమ్యూనిస్టు పార్టీలు, ఇతర శ్రేణులు కలిసొచ్చే పార్టీలతో కలిసి భవిష్యత్తు నిర్మాణానికి రాష్ట్ర మహా సభలు వేదిక కాబోతున్నట్లు ఆయన వివరించారు. కావున పార్టీ నాయకులు,



కార్యకర్తలు ఈ మహా సభలను విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి, కమ్యూనిస్టుల ఐక్యతకు దారి తీసే విధంగా ప్రజలు కూడా ఆలోచన చేయాలని కోరారు. 23 వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు ఆర్టీసీ బస్ స్టాండ్ నుండి ప్రదర్శన ప్రారంభమవుతుందని ఈ ప్రదర్శనలో వేలాదిగా పార్టీ శ్రేణులు పాల్గొని ఈ మహాసభను విజయవంతం చేయాలని కెవిపి ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు, కార్యవర్గ సభ్యులు కాట్రగడ్డ రామచంద్ర జ్యోషీలు పాల్గొన్నారు.

## శ్రీనివాసరావును పరామర్శించిన ఎమ్మెల్యే



**పమిడిముక్కల ఆగస్టు 8 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఐనపూరు గ్రామంలో దూడల శ్రీనివాసరావు ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి శస్త్రచి కిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటుండగా పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆయనను పరామర్శించారు. ఐనపూరు లోని శ్రీనివా సరావు గృహానికి వెళ్లిన ఎమ్మెల్యే కుమార్ రాజా ఆయనను పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని గూర్చి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రాజులపాటి శ్రీనివా సరావు తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా వీర్లంకమ్మ అమ్మవారు సంబరం



**ఘంటసాల మేజర్ న్యూస్:** ఘంటసాల మండలం కొత్తపల్లి గ్రామంలో వీర్లంకమ్మ అమ్మవారు సంబరం అంగరంగ వైభవంగా ప్రారంభించారు. వైభవంగా. ప్రతి సం” శ్రావణమాసంలో శుక్రవారం రోజున శ్రీకాకుళం కృష్ణా నదిలో అమ్మవారికి స్థానం ఆచరింప చేసి, ఊరూరు ఊరేగింపుగా అమ్మవారిని ఊరేగిస్తారు. కొలిచే వారికే కొంగు బంగారం అన్నట్లుగా ఈ జాతర నిర్వహిస్తూ ఉంటారు. అమ్మవారు వెళుతూ హారతులు టెంకాయలు అందుకుంటూ వుంటారు. సుమారుగా 1500 మందికి అన్నదానం నిర్వహిస్తారని కమిటీ సభ్యులు తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణి



**మొవ్వ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కోసూరు గ్రామంలో మాజీ పంచాయతీ పాలకవర్గ సభ్యుడు డొక్కు ప్రసాద్ అనారోగ్యంతో ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స తీసుకోవడంతో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 91వేలు మంజూరు అయ్యాయి. ఆ నగదు చెక్కును స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ప్రసాదుకు అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి




**చల్లపల్లి,మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ఈనెల 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించనున్న నేపథ్యంలో ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12వ తేదీన మచిలీపట్నం కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా విజ్ఞప్తి చేశారు. శుక్రవారం చల్లపల్లి బస్టాండ్ సెంటరులోని రేపల్లె పాయింట్ ఆటో కార్మికులతో మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రకటించిన స్త్రీ శక్తి మహిళా ఉచిత బస్సు పథకం సందర్భంగా ఆటో కార్మికులు ఉపాధి కోల్పోతారని ఆందోళన వ్యక్తంచేశారు. జిల్లా కలెక్టర్ను కలిసి కార్మికుల గోడు తెలియచేసేందుకు 12వతేదీన ధర్నాకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు తమకుఇచ్చిన హామీలను అమలు చేయాలనీ, డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న ప్రతి ఆటో కార్మికునికి వాహనమిత్ర పథకం కింద సంవత్సరానికి రూ.25వేలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్పై విధిం చిన ట్యాక్స్ తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వతంత్ర ఆటోవర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ముద్రగడ రత్నగిరి, పసుపులేటి శ్రీనివాసరావు, బూరె శ్యాంసన్, పెదప్రోలు ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆంథే 2025ను ప్రారంభించిన ఆకాశ్






**విజయవాడ మేజర్ న్యూస్ :** విద్యార్థుల ఆశయాలను విజయాలుగా మారుస్తూ 16 విజయవంతమైన సంవత్సరాలను పూర్తి చేసుకున్న, దేశవ్యాప్తంగా ప్రఖ్యాతి పొందిన టెస్ట్ ప్రిపరేటరీ సంస్థ ఆకాశ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ తన ప్రధాన కార్యక్రమంగా ఆంథే 2025 (ఆకాశ్ నేషనల్ టాలెంట్ హంట్ ఎగ్జామ్) ని ప్రారంభిస్తోందని స్టేట్ హెడ్ జేఆర్ఎస్వీ మూర్తి, ఆర్ ఎస్ జిఎస్ నిశాంత్ మిశ్రా అన్నారు. శుక్రవారం బెంజ్ సర్కిల్ వద్ద ఉన్న ఆకాష్ ఇన్స్టిట్యూట్ ప్రాంగణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు సవాళ్లను అధిగమించి నిజమైన సమస్యల పరిష్కారకులుగా ఎదగడానికి నాణ్యమైన విద్యను అందరికీ అందించే లక్ష్యంతో ఆంథే 2025లో రూ.250 కోట్ల విలువైన 100 శాతం వరకు స్కాలర్షిప్లు క్లాస్రూమ్, ఆకాశ్ డిజిటల్, ఇన్విక్టస్ కోర్సులకు – అలాగే రూ.2.5 కోట్ల నగదు బహుమతులు ప్రకటించమన్నారు. వైద్యం లేదా ఇంజనీరింగ్ రంగాల్లో విజయవంతమైన కెరీర్ కలలు కంటున్న విద్యార్థులకు ఆ అవకాశాలను అందిస్తుందన్నారు. నీట్, జేఈఈ, స్టేట్ సీఈటిస్,ఎన్టీఎస్ఈ, ఒలింపియాడ్స్ వంటి పోటీ పరీక్షల కోసం ఆకాశ్ నిపుణుల బోధనతో ఉత్తమ శిక్షణ పొందే మార్గాన్ని ఈ పరీక్ష అందిస్తుందని చెప్పారు. ఆకాశ్ సంస్థ తన నిబద్ధతకు తోడు, ఇప్పుడు “ఇన్విక్టస్ ఎస్” పేరుతో ఒక ప్రత్యేక స్కాలర్షిప్ పరీక్షను ప్రారంభిస్తోందని, జేఈఈ అడ్వాన్స్డ్ ప్రిపరేషన్ కోసం రూపొందించిన “ఆకాశ్ ఇన్విక్టస్” ప్రోగ్రామ్లో చేరేందుకు 8వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు అవకాశం కల్పిస్తుందని చెప్పారు. ఈ జాతీయ స్థాయి అర్హత, స్కాలర్షిప్ పరీక్ష ఆగస్టు 24 నుండి ఆగస్టు 31, సెప్టెంబర్ 7వ తేదీలలో నిర్వహిస్తారని తెలిపారు. మూడు గంటల పరీక్ష ఉదయం 10:00 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు ఆన్లైన్, ఆఫ్ లైన్ విధానాల్లో అందుబాటులో ఉంటుందన్నారు. దరఖాస్తు ఫీజు రూ.300గా నిర్ణయించారని అన్నారు. ఈ పరీక్షలో అద్భుతంగా ప్రదర్శన ఇచ్చిన విద్యార్థులకు 100 శాతం వరకు స్కాలర్షిప్లు ఆకర్షణీయమైన నగదు బహుమతులు లభిస్తాయన్నారు. “ఆకాశ్ ఇన్విక్టస్” ప్రోగ్రామ్ ప్రత్యేకంగా ఎన్సీఆర్, చెన్నై, బెంగళూరు, లక్నో, మీరట్, ప్రయాగ్ రాజ్, డెహ్రాడూన్, భోపాల్, ఇండోర్, అహ్మదాబా ద్, చండీగఢ్, రోహతక్, హైదరాబాద్, నమక్కల్, కోయంబత్తూర్, భువనేశ్వర్, రాంచీ, త్రిదీ, విశాఖపట్నం, ముంబయి, కొల్కతా, దుర్గాపూర్, పాట్నా నగరాల్లో ఉన్న ప్రత్యేక ఇన్విక్టస్ సెంటర్లలో అందుబాటులో ఉందన్నారు. “అంథే ఇప్పుడు దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థుల కోసం ఒక అవకాశాల చిహ్నంగా మారిందని. గత 16 సంవత్సరాలుగా, ప్రతిభావంతులైన విద్యార్థులు వారి ఆర్థిక స్థితి లేదా స్థలానికి సంబంధం లేకుండా వారి కలలను సాధించేందుకు సహాయం చేస్తున్నామన్నారు. ఆకాశ్ లో ప్రతి విద్యార్థిలోనూ సమస్యలను పరిష్కరించగల, విమర్శనాత్మకంగా ఆలోచించగల సామర్థ్యం ఉందని, ఆంథే 2025 ఈ వారసత్వాన్ని కొనసాగిస్తూ, అర్హులైన విద్యార్థులకు అవసరమైన వనరులు, సహాయం ప్రేరణను అందిస్తోందన్నారు. విస్తృత నెట్వర్క్, హైబ్రిడ్ లెర్నింగ్ పద్ధతుల ద్వారా, నాణ్యమైన విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకువస్తున్నామని చెప్పారు. ఆంథే లో భాగంగా చాలా మంది టాపర్స్ పెరిగారని. 2025లో ఈ పరీక్షను 10 లక్షలకు పైగా విద్యార్థులు రాశారు, ఇది దేశంలోనే అతిపెద్ద స్కాలర్షిప్ పరీక్షలలో ఒకటిగా మారిందని ఏఈఎస్–ఎల్ లో ఉన్న ప్రస్తుత టాపర్లు చాలామంది అందే నుంచే తమ విద్యా ప్రయాణాన్ని ప్రారంభించారని చెప్పారు. ముఖ్యంగా, ఈ ఏడాది నీట్ టాప్ 100లో 22 మంది,జేఈఈ అడ్వాన్స్డ్ 2025 టాప్ 100లో 10 మంది ఆంథే ద్వారా మొదలుపెట్టారని అన్నారు. ఆంథే 2025 పరీక్షను ఆన్లైన్ ఆఫ్ లైన్ విధానాల్లో నిర్వహించనున్నారని, ఆన్లైన్ అక్టోబర్ 4 నుండి 12, 2025 వరకు నిర్వహిస్తారు. ఈ సమయంలో విద్యార్థులు తమకు అనుకూలంగా ఒక గంట స్లాట్ ఎంచుకొని పరీక్ష రాయవచ్చు. ఆఫ్ లైన్ పరీక్షను అక్టోబర్ 5, 12వ తేదీలలో నిర్వహించనున్నారు. ఈ పరీక్ష 26 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఉన్న 415కి పైగా ఆకాష్ సెంటర్లలో జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ డైరెక్టర్ సిహెచ్. వి.ఎస్. నరేష్, సెంట్రర్ హెడ్ కే. మహేంద్ర, ఏవోహెచ్ అర్జున్ వడ్డే, గుంటూరు బ్రాంచ్ హెడ్ జి.శేషు దాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐపీ అకాడమీ 22వ వార్షికోత్సవ వేడుకలు

### దేశవ్యాప్తంగా 1250 కేంద్రాలు - పిల్లల కోసం రాకెట్ లాంచ్ డ్రీమ్తో..

**విజయవాడ, ఆగస్టు 8, మేజర్ న్యూస్ :** భారతదేశపు స్వదేశీ పిల్లల నైపుణ్య అభివృద్ధి దిగ్గజం, ఎస్ఐపీ అకాడమీ, ఇప్పుడే ఒక ప్రధాన మైలురాయిని దాటింది22 సంవత్సరాల కార్యకలాపాలను పూర్తి చేసుకుని దేశవ్యాప్తంగా 1250 కంటే ఎక్కువ ఫ్రాంచైజ్ కేంద్రాలకు విస్తరించింది. ఇది భారతదేశంలో అతిపెద్ద ఆఫ్టర్–స్కూల్ లెర్నింగ్ నెట్వర్క్లలో ఒకటిగా నిలిచింది. ఎస్ఐపీ అబాకస్, గ్లోబలార్ట్, మికిడ్స్, క్రికో ఇంగ్లీష్ వంటి ప్రధాన కార్యక్రమాలను నిర్వహిస్తున్న అకాడమీ, గ్రాండ్ చెన్నైలో జీఆర్టీ హోటల్స్ లో గ్రాండ్ వేడుకతో వార్షికోత్సవాన్ని జరుపుకుంది. ఈ కార్యక్రమంలో అగ్రశ్రేణి ఫ్రాంచైజీలు, పూర్వ విద్యార్థులు, విద్యావేత్తలు, భాగస్వాములు పాల్గొన్నారు. ఇవన్నీ భారత దేశం అంతటా 14 లక్షల మంది పిల్లలను ప్రభావితం చేసిన ప్రయాణంలో భాగం. ఈ వేడుకలకు తీవ్రమైన మెరుపును జోడిస్తూ, ఎస్ఐపీ అకాడమీ విద్య, ఉత్సాహం, పర్యావరణ చర్యలను మిళితం చేసే మూడు పెద్ద కార్యక్రమాలను ప్రకటించింది:

**1. ఇస్రో రాకెట్ ప్రయోగంతో జాతీయ స్థాయి గణిత పోటీ గ్రాండ్ ప్రైజ్**

ఎస్ఐపీ యొక్క ఫ్లాగ్షిప్ అరిథ్మెటిక్ జీనియస్ కాంటెస్ట్ యొక్క 10వ ఎడిషన్ కేవలం పోటీ మాత్రమే కాదు – ఇది భారతదేశ భవిష్యత్తుకు ముందు వరుసలో ఉంటుంది. ఈ సంవత్సరం జాతీయ విజేతలు శ్రీహరికోటలో ప్రత్యక్షంగా ఇస్రో రాకెట్ ప్రయోగాన్ని చూసే మరపురాని అనుభవాన్ని పొందుతారు, ఇది భారతదేశం యొక్క సైన్స్, అంతరిక్షంలో సాధించిన అత్యంత సాహసోపేతమైన విజయాలను వారికి ప్రత్యక్షంగా తెలియజేస్తుంది. భారతదేశ అంతరిక్ష సరిహద్దుకు పిల్లలకు ప్రత్యక్షంగా పరిచయం చేయడం ద్వారా, ఎస్ఐపి అకాడమీ విద్యా నైపుణ్యాన్ని ప్రతిఫలించడం కంటే ఎక్కువ చేస్తోంది – ఇది ఊహలను రగిలిస్తుంది, స్టీమ్ కలలను రేకెత్తిస్తుంది, యువ భారతీయులను దేశం యొక్క శాస్త్రీయ ఆకాంక్షల హృదయంలో ఉంచుతుంది.

**2. విద్యార్థులను పర్యావరణ ఛాంపియన్లుగా మార్చడానికి మూడు కొత్త మియావాకి అడవులు**

వాతావరణ మార్పుల గురించి సంభాషణలు బిగ్గరగా పెరుగుతున్న కొద్దీ, ఎస్ఐపి అకాడమీ ప్రకృతిని అభ్యాస హృదయంలోకి తీసుకురావడం ద్వారా చర్య తీసుకుంటోంది. 22వ సంవత్సరాన్ని పురస్కరించుకుని, బ్రాండ్




కోల్కతా, తంజావూరు, శివకాశిలలో మూడు కొత్త మియావాకి అడవులను నాటనుంది – వేగంగా అభివృద్ధి చెందుతున్న జపనీస్ సాంకేతికతను ఉపయోగించి సృష్టించబడిన దట్టమైన, స్థానిక ఆకుపచ్చ ప్రదేశాలు.

**3. భారతదేశ మేధోశక్తిని వెలుగులోకి తీసుకురావడానికి కొత్త జాతీయ టీవీ ప్రచారం**

ఈ కార్యక్రమం సందర్భంగా ఆవిష్కరించబడిన కొత్త ఎస్ఐపి అబాకస్ టెలివిజన్ వాణిజ్య ప్రకటన, విద్యార్థులను పదునైన, నమ్మకంగా, దృష్టి కేంద్రీకరించిన అభ్యాసకులుగా నిజ జీవిత పరివర్తనపై దృష్టి పెడుతుంది. దేశవ్యాప్తంగా అమలులోకి రావడంతో, ఈ ప్రచారం ఎస్ఐపి అబాకస్ను సమగ్ర అభివృద్ధిని కోరుకునే తల్లిదండ్రుల కోసం గో–టు బ్రాండ్గా ఉంచుతుంది. “ప్రపంచంలో సత్వరమార్గాలను వెంబడిస్తున్నప్పుడు, మేము నిజమైన నైపుణ్యాలను, ఇటుక ఇటుక, బిడ్డ బిడ్డ నిర్మించడానికి కట్టుబడి ఉన్నాము. ఈ మైలురాయి మా లక్ష్యాన్ని విశ్వసించిన ప్రతి విద్యార్థి, ఉపాధ్యాయుడు, ఫ్రాంచైజీ, తల్లిదండ్రులకు చెందినది. మా తదుపరి అధ్యాయం ఆవిష్కరణ, స్థిరత్వం, హృదయపూర్వక హృదయం ద్వారా స్కేలింగ్ ప్రభావాన్ని గురించి, ”అని ఎస్ఐపి అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ దినేష్ విక్టర్ అన్నారు. ఇది 23వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నప్పుడు, ఎస్ఐపి అకాడమీ కేవలం అభివృద్ధి చెందడం లేదు – ఇది భారతదేశంలో పాఠశాల తర్వాత అభ్యాస పర్యావరణ వ్యవస్థను పునర్నిర్మిస్తోంది. ఫ్రాంచైజింగ్ విజయం, సామాజిక శ్రేయస్సు, స్కేలబుల్ లెర్నింగ్ సాధనాలను తన ఆయుధశాలలో ఉంచుకుని, నిజమైన విద్య పాఠశాల గంట మోగిన తర్వాతే ప్రారంభమవుతుందని బ్రాండ్ నిరూపిస్తూనే ఉంది.

# గ్రీన్ హైడ్రోజన్ నౌకల దిశగా భారత్ తొలి అడుగు

**కోచ్చిన్, మజగాన్ షిప్ యార్డుల నుంచి స్వదేశీ నౌకల నిర్మాణం**

**కేంద్ర నౌకాశ్రయాలు, నౌకాయాన, జలమార్గాల మంత్రి సర్బానంద సోనోవాల్ వెల్లడి**

**గ్రీన్ హైడ్రోజన్ ఆధారిత నౌకల అభివృద్ధి పై ప్రశ్నించిన ఎంపీ కేశినేని శివనాథ్**



**విజయవాడ/ ఢిల్లీ మేజర్ న్యూస్ :** గ్రీన్ హైడ్రోజన్ ఆధారిత నౌకల అభివృద్ధిలో దేశం ముందడుగు వేసింది. పర్యావరణానికి అనుకూలంగా, నావిక రవాణా రంగాన్ని నూతన దిశలో తీసుకెళ్లే లక్ష్యంతో హైడ్రోజన్ ఇంధనాన్ని వినియోగించే నౌకలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని కేంద్ర నౌకాశ్రయాలు, నౌకాయాన, జలమార్గాల మంత్రి సర్బానంద సోనోవాల్ వెల్లడించారు. లోక్ సభలో శుక్రవారం గ్రీన్ హైడ్రోజన్ ఆధారిత నౌకల అభివృద్ధి పై కేంద్ర నౌకాశ్రయాలు, నౌకాయాన, జలమార్గాల మంత్రిత్వ శాఖను ఎంపీ కేశినేని శివనాథ్ ప్రశ్నించగా ఆ శాఖ కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ లిఖిత పూర్వకంగా బదులిచ్చారు. స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో పూర్తిగా హైడ్రోజన్ ఇంధన కణాలతో నడిచే విధంగా కోచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ , మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ సంస్థలు చెరో ఒక నౌకను నిర్మిస్తున్నాయని కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ తెలిపారు. ఈ ప్రయత్నాలను మరింత వేగవంతం చేయడానికై కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ కింద 2025- 26 వరకు రూ.115 కోట్ల బడ్జెట్‌ను కేటాయించిందన్నారు.. ఈ నిధులను నౌకల రూపకల్పన, సాంకేతిక పరీక్షలు, ప్రయోగాలు, మౌలిక సదుపాయాల ఏర్పాటుకు వినియోగిస్తారని పేర్కొన్నారు. హైడ్రోజన్ ఆధారిత నౌకల అభివృద్ధి రెండు దశలుగా జరుగుతోందని, ఒకదశలో ఇప్పటికే ఉన్న నౌకలను గ్రీన్ హైడ్రోజన్‌తో నడిచేలా మారుస్తారని, మరోదశలో ముఖ్యమైన నౌకాశ్రయాలలో హైడ్రోజన్ ఇంధనం నింపే సదుపాయాలను అభివృద్ధి చేస్తారని తెలియపర్చారు. ఇందుకోసం షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, వి.ఓ.చిదంబరనార్ పోర్ట్ అథారిటీ వంటి సంస్థలను అమలు సంస్థలుగా నియమించారు. విఓసిపిఏ ఇప్పటికే 750 క్యూబిక్ మీటర్ల సామర్థ్యంతో అదేవిధంగా దీన్‌దయాళ్ పోర్ట్, పరాదీప్ పోర్ట్, తూతుకుడి పోర్ట్‌లను హైడ్రోజన్ హబ్‌లుగా అభివృద్ధి చేసే ప్రణాళికను కేంద్రం రూపొందించింది. ఈ ప్రాజెక్టుల కోసం తూతుకుడిలోని వి.ఓ.చిదంబరనార్ పోర్ట్ లో 750 క్యూబిక్ మీటర్ల సామర్థ్యంతో గ్రీన్ మెథనాల్ బంకరింగ్ సదుపాయాన్ని అభివృద్ధి చేసే ప్రాజెక్ట్ నివేదికను సిద్ధం చేసిందని, దీన్‌దయాళ్ పోర్ట్, తూతుకుడి పోర్ట్, పరాదీప్ పోర్ట్‌లను హైడ్రోజన్ హబ్‌లుగా అభివృద్ధి చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. గ్రీన్ హైడ్రోజన్ హబ్ డెవలప్మెంట్ రోడ్‌మ్యాప్‌లో భాగంగా ఈ నౌకాశ్రయాలను ఉత్పత్తి , ఎగుమతుల కేంద్రాలుగా తీర్చిదిద్దనున్నారని తెలిపారు. ఈ చర్యలు దేశంలో మళ్లీ మళ్లీ ఉపయోగించగల ఇంధనాలను ఎక్కువగా వాడేలా చేస్తాయని, సముద్ర మార్గాల్లో పొగలు, ధూళి వంటి కాలుష్యాన్ని తగ్గిస్తాయన్నారు. అలాగే గ్రీన్ హైడ్రోజన్ టెక్నాలజీలో భారత్ ముందు వరుసలో నిలవడానికి సహాయపడతాయని. కేంద్రం తీసుకుంటున్న ఈ పరిణామాత్మక నిర్ణయాలు భవిష్యత్ నౌకాయాన రంగానికి కొత్త వెలుగు నింపుతున్నాయని కేంద్ర నౌకాశ్రయాలు, నౌకాయాన, జలమార్గాల మంత్రి సర్బానంద సోనోవాల్ స్పష్టం చేశారు.

# నాణ్యత ప్రమాణాలకు హామీగా రాష్ట్ర వ్యవసాయ ప్రయోగశాలలు/పరీక్ష కేంద్రాలు






**విజయవాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో నాణ్యత ప్రమాణాలను బలోపేతం చేసేందుకు వ్యవసాయ శాఖ తీసుకుంటున్న చర్యలలో ఇది మరొక కీలకమైన మైలురాయి అని డిల్లీ రావు తెలియచేస్తూ పురుగుమందుల ,జీవ సంబంధిత ,సేంద్రీయ మరియు ఎరువుల రసాయనిక విశ్లేషణలకు ఆధునిక సదుపాయాలను కల్పిస్తూ, నెల్లూరు, బాపట్ల, కర్నూలు లోని ప్రయోగశాలలకు ఎన్ఏబిఎల్(నేషనల్ అక్రిడిటేషన్ బోర్డు ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ లాబొరేటరీస్) సంస్థ గుర్తింపు లభించింది. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ శాఖకు గర్వకారణమైన సంఘటన అని తెలుపుతూ క్రింది ప్రయోగశాలలు ఐఎస్ఓ/ఐఇసి 17025:2017 అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం ఎన్ఏబిఎల్ గుర్తింపు పొందినవిగా గుర్తించబడ్డాయి అని అన్నారు. ఎరువుల నియంత్రణ ప్రయోగశాల - బాపట్ల, జీవ, సేంద్రీయ ఎరువుల నాణ్యత నియంత్రణ ప్రయోగశాల - నెల్లూరు, పురుగుమందుల పరీక్ష కేంద్ర ప్రయోగశాల - కర్నూలు, ఈ ప్రయోగశాలలు తమ సాంకేతిక నైపుణ్యం,గ్లోబల్ ప్రమాణాలతో నాణ్యత పరీక్షల రంగములో సామర్థ్యం, ప్రమాణాలు నిరూపించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విశ్వసనీయతను సంపాదించాయని తెలిపారు. ఎన్ఏబిఎల్ గుర్తింపు ద్వారా వ్యవసాయ వనరుల నాణ్యతపై రైతులకు నమ్మకం మరింత బలపడుతుంది అని, ఇది వ్యవసాయ ఉత్పాదకతలో నాణ్యతా ప్రమాణాలను స్థిరపరిచే దిశగా కీలక అడుగు అని తెలిపారు. ఈ సందర్భంగా బాపట్ల, నెల్లూరు, కర్నూలు ప్రయోగశాలల్లో పనిచేస్తున్న సిబ్బంది యొక్క కృషిని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ గుర్తింపును దృష్టిలో ఉంచుకొని, రాష్ట్రంలోని అన్ని వ్యవసాయ ప్రయోగశాలలను దశలవారీగా ఎన్ఏబిఎల్ గుర్తింపు పరిధిలోకి తీసుకురావాలన్న సంకల్పాన్ని ప్రభుత్వం తీసుకుంది అని డిల్లీ రావు తెలిపారు.

# 52 డివిజన్‌లో మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న జన్మదిన వేడుకలు





**విజయవాడ, మేజర్ న్యూస్ :** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 52 డివిజన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్నకి జన్మదిన వేడుకలు 52 డివిజన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాండ్రేకుల రవీంద్ర, కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు ఇరువురు చేతుల మీదుగా కేక్ కటింగ్ చేసి తదుపరి స్వీట్స్ పంపిణీ చేసి 52వ డివిజన్లో ఉన్న 13 బూత్‌ల కన్వీనర్ లందరికీ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి సంబంధించి 52 డివిజన్లో తొందరగా బాట్లో వర్క్ పూర్తి చేసినందుకు ప్రతి కన్వీనర్ కి సాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సీనియర్ కార్యకర్తలు బూత్ కన్వీనర్లు యూనిట్ ఇన్చార్జిలు, తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో 52 వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కమిటీ అధ్యక్షులు: ఈగల సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి: గోలి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## శ్రావణ శుక్రవారం పూజల పాల్గొన్న ప్రభుత్వ విప్



**నందిగామ, ఆగస్టు 8, మేజర్ న్యూస్:** అత్యంత పవిత్రమైన శ్రావణమాసం మూడవ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం జరుపుకుంటున్న మహిళలందరికీ ప్రభుత్వ విప్, శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. మూడవ శుక్రవారం సందర్భంగా ఈరోజు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయాన్ని సందర్శించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు అక్కడ దేవాలయ కమిటీ వారు ఆమెను సత్కరించారు అనంతరం దేవాలయంలో వరలక్ష్మి వ్రతం జరుపుకుంటున్న మహిళలందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన నెట్టెం రఘురామ్



**నందిగామ, మేజర్ న్యూస్ :** నందిగామ శ్రీకారం కళ్యాణ వేదికలో వత్సవాయి మండలం కంభంపాడు గ్రామానికి చెందిన చేకూరి వెంకటేశ్వర రావు, చేకూరి సీతామహాలక్ష్మి దంపతుల కుమార్తె షర్మిళ రాణి, సాయి సృజన్ వివాహ మహోత్సవానికి హాజరై, వధువు షర్మిళ రాణిని ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్, మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ ఆశీర్వదించారు.

## మండలి వెంకట కృష్ణారావు చరిత్ర పురుషుడు



**నాగాయలంక మేజర్ న్యూస్ :** మండలి వెంకట కృష్ణారావు చరిత్ర పురుషుడు అని వక్కపట్లవారిపాలెం సర్పంచ్ అంబటి శ్యాం ప్రసాద్ అన్నారు. శుక్రవారం నాగాయలంకలో ఎంవీకే శత జయంతి ఐదో రోజు వేడుకలు జనసేన పార్టీ మండల నాయకులు బండ్రెడ్డి హరి ఆధ్వర్యంలో జరిగాయి. కృష్ణారావు విగ్రహానికి సర్పంచ్ శ్యాంప్రసాద్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు మెండు లక్ష్మణరావు (చంటి), టౌన్ అధ్యక్షులు ఉప్పల ప్రసాద్, భావదేవరపల్లి సర్పంచ్ మండలి ఉదయ భాస్కర్, నాయకులు రేమాల బాబూరావు, మాదివాడ అర్జునరావు, తలశిల రాఘవ, సబ్బినేని మహేష్, బోగాధి సతీష్, చలమలశెట్టి కృష్ణాదుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

# వ్యర్థాలు ఎక్కువగా వచ్చే చోట కంపాక్టర్ బిన్స్‌ని పెంచండి







**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరం లో వ్యర్థాలు ఎక్కువగా వచ్చే ప్రాంతాలలో కంపాక్టర్ బిన్స్ సంఖ్యను పెంచాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా లబ్బీపేట వాటర్ ట్యాంక్ రోడ్డు, ఏర్ర మేడ రోడ్డు, బోయపాటి మాధవరావు వీధి, క్రీస్తు రాజు పురం, డెంటల్ కాలేజ్ రోడ్డు, గవర్నమెంట్ హాస్పిటల్ సర్వీస్ రోడ్డు, బి ఆర్ టి ఎస్ రోడ్డు, నరసరాజు రోడ్డు, అయోధ్య నగర్ ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బోయపాటి మాధవరావు వీధిలో పర్యటించి అక్కడ కంపాక్టర్ బిన్స్ ని ఏర్పాటు చేయాలని, అధికారులు విజయవాడ నగర పరిధిలో ప్రాంతాలన్నీ పర్యటించి వ్యర్థాలు ఎక్కువగా వచ్చే చోట ఎక్కువ కంపాక్టర్ బిన్స్ ని ఏర్పాటు చేసి వ్యర్థాలు రోడ్డు పైన పడకుండా చూసుకునే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కంపాక్టర్ బిన్స్ ఏర్పాటుచేసిన చోట ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించాలని వ్యర్థాలు తొలగింపులో ఎటువంటి అలసత్వం వహించరాదని కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచితే ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నెలకొల్పాలని, ప్రతిరోజు ఇంటి వద్దనే విభజించి చెత్తను సేకరించాలని ప్రజలకు చెత్తను విభజించే ప్రక్రియను పూర్తిగా వివరించి తడి చెత్త పొడి చెత్త విడివిడిగా సేకరించే పద్ధతిని అలవాటు చేయాలని, అధికారులను ఆదేశించారు. తదుపరి అయోధ్యనగర్ లో ఉన్న అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని, త్రాగునీటి, వాడుకనీటి సరఫరా లో ఎటువంటి అంతరాయం ఉండరాదని అన్న క్యాంటీన్లో వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు.

# భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం



**కంచికచర్ల ఆగస్టు 8 మేజర్ న్యూస్ :** శ్రావణ మాసం ముడవ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం కావడంతో అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శ్రావణ మాసం తెలుగు వారి ఇంట లక్ష్మీ కళ ఉట్టిపడుతుంది. శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకొని మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. హిందువులంతా అత్యంత పవిత్రంగా జరుపుకునే వరలక్ష్మీ వ్రతం శ్రావణ పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం నాడు ఆచరిస్తారు. ఉదయం నుండి స్థానిక మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించే కుంకుమార్చనలు జరిపారు. ముత్తయిదువులు అందరూ అత్యంత భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి అమ్మవారిని పూజించి ఈ వ్రతాన్ని ఆచరించి ఈ నోమును నోచుకోవటం వలన అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని ప్రతీక. వరలక్ష్మీ వ్రతం పురస్కరించుకొని అమ్మవారు లక్ష్మీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం అమ్మవారి ప్రభ స్థానిక ప్రధాన వీధుల గుండా ఊరేగింపు ప్రారంభమైంది. ఈకార్యక్రమంలో మహిళ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## కంచికచర్ల ఆర్టీసీ బస్టాండ్‌లో మహిళలకు సౌకర్యాల పెంపు







**కంచికచర్ల ఆగస్టు 8 మేజర్ న్యూస్ :** స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లోని సౌకర్యాలను ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ వేణు, డిపిటివో దానం, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అబ్రహం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఈనెల 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తుందని ఈ నేపథ్యంలో బస్టాండ్‌లో మహిళలకు అవసరమైన సదుపా యాలు కల్పించేందుకు పరిశీలించినట్లు తెలిపారు. బస్టాండ్ లో సిట్టింగ్ సంఖ్య పెంచేందుకు మరో రెండు వరసల కుర్చీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, అదేవిధంగా మరో రెండు ఫ్యాన్లు ఏర్పాటు చేసే ప్రతిపాదన సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం మంచినీరు వసతులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎన్నో సం.లుగా బస్టాండ్ అభివృద్ధికి నోచుకోలేదని మహిళలకు ప్రకటించిన ఉచిత సౌకర్యంతో బస్టాండ్లో సౌకర్యా లు మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టడంపై ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న కూటమి ప్రభుత్వం

## వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చెన్ను రంగారావు



**చల్లపల్లి, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందని వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చెన్ను రంగారావు పేర్కొన్నారు. శుక్రవారం చల్లపల్లిలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై టీడీపీ శ్రేణులు చేసిన దాడి హేయమైన చర్య అన్నారు. కడప, పులివెందులలో జడ్పీటీసీ ఉప ఎన్నిక ప్రచారానికి వెళ్లిన కడప ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై టీడీపీ శ్రేణులు దాడులు చేశారని, ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి నెల్లూరు పరట్యనకు సంబంధించి ప్రభుత్వం పోలీసుల ద్వారా విధించిన ఆంక్షలను చూస్తుంటే రాష్ట్రంలో తాలిబాన్ల పాలన సాగుతోందని అన్నారు. కూటమి ప్రభుత్వంలోని సీఎం చంద్రబాబు నాయుడు అండ్ కో వ్యవస్థలను అడ్డుపెట్టుకుని దౌర్జన్యాలకు పాల్పడటం ఎంతవరకు సమంజసమని అన్నారు. పార్టీ శ్రేణులను అరెస్టు చేయటం, బీసీ నాయకులను టార్గెట్ చేసి దాడులు చేయటం సబబు కాదన్నారు. చంద్రబాబు ప్రతిపక్ష హోదాలో ఉన్న సమయంలో ప్రభుత్వం పటిష్ట భద్రత కల్పించటంతోపాటు ఎక్కడైనా పర్యటించేలా సదుపాయాన్ని కల్పించింద న్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి నేతలు వైసీపీ నేతలపై వ్యవహరించే తీరు మార్చుకోవాలని, లేకుంటే భవిష్యత్లో ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు పఠాన్ కరీముల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.





## వైఎస్. జగన్‌కు రాఖీ కట్టిన విజయవాడ మేయర్

**విజయవాడ మేజర్ న్యూస్ :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డికి, నగరపాలక సంస్థ మేయరు రాయన భాగ్యలక్ష్మి రాఖీ పండుగ సందర్భంగా రాఖీ కట్టడం జరిగినది, ఈ సందర్భంగా రాజకీయ సామరస్యానికి, సామాజిక ఐక్యతకు ఒక మంచి ఉదాహరణగా నిలిచారని మేయర్ భాగ్యలక్ష్మి అన్నారు.

## శ్రీకొండలమ్మ గుడికి విశేష సంఖ్యలో భక్తులు





**గుడ్లవల్లేరు ఆగస్టు 8 మేజర్ న్యూస్ :** కృష్ణా జిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం శ్రావణ మాసము 3 వ శుక్రవారం ఆగుట వలన భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయము గం.5-30 ని. లకు శ్రీ అమ్మవార్లకు పంచామృత అభిషేకములు అనంతరం సహస్రనామ కుంకుమార్చన నీరాజన మంత్ర పుష్పములు ఆనంతరము ప్రసాద వితరణ జరిగినది. సాయంత్రము సాయంకాలార్చన ఆనంతరము పంచహారతలు, నక్షత్ర హారతి, నాగ హారతి,పంచ దీప హారతి, నాగ హారతి, సింహా హారతి, కుంభ హారతి,కర్పూర హారతి ఆనంతరమునీరాజన మంత్ర పుష్పములు జరిగినవి. అని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండల రావు ఒక ప్రకటనలో తెలియజేసినారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు

చందర్లపాడు, ఇబ్రహీంపట్నం, మైలవరం, విసన్నపేట, గంపలగూడెం మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో

ఫోన్ : 9642 980 999